


# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు


గురువారం | 17 | జూలై | 2025 | పేజీలు : 20


# బోసిపోయిన గణప సముద్రం



- సరస్సును పీల్చేస్తున్న మిషన్ భగీరథ పథకం
- 14 అడుగులకు తగ్గిన నీటిమట్టం
- నిరాశలో ఆయకట్టు రైతులు
- భారీ వర్షాల కోసం ఎదురుచూపు
- వరి నార్లను రక్షించుకునేందుకు రైతుల తండ్లాట

గణపురం జూలై 16 మేజర్ న్యూస్ సూర్య: రైతుబండాగారమైన గణప సముద్రం సరస్సు నేడు కుంటలా మారి బోసిపోయింది. జూన్ నెల ప్రారంభం నుండి ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో పాటు ఎండ తీవ్రత పెరగడం నిరంతరాయంగా మిగతా 2లో..




- పరిషత్ ఎన్నికలకు యంత్రాంగం రెడీ
- జెడ్పీటీసీ, ఎంపిటీసీ స్థానాలు ఖరారు
- మిగిలింది రిజర్వేషన్ల పద్దు
- ఎన్నికల కమిషన్ ఆదేశాల కోసం నిరీక్షణ

# సన్నద్ధం!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 16, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఉమ్మడి జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉంది. తాజాగా ప్రభుత్వం జెడ్పిటీసీ, ఎంపిటీసీల స్థానాలను ఖరారు చేసింది. పల్లెల్లో సైతం ఎన్నికల వాతావరణం ఇప్పటికే మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 1708 గ్రా మ పంచాయతీల్లో ఓటర్ల వివరాలు ఇప్పటికే సేకరించారు. పోలింగ్ బూత్ ల ఏర్పాటు , ఆర్వోల నియామకం, సిబ్బంది వివరాలు సిద్ధం చేశారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేయడానికి అధికార యంత్రాంగం సిద్ధం గా ఉంది. గతంలో ఏలా చేశారు , ఇప్పుడు ఎలా చేయాలన్న దానిపై కసరత్తు చేస్తున్నారు మిగతా 2లో..

# రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

- లక్ష రూపాయల ఆస్తి నష్టం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పసరా సీఐ, ఎస్ఐ

2 లో



# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి



## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

కాజీపేట, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్రెడ్డి పూలమొక్కను అందజేసి మిగతా 2లో..

## పాండవుల గుట్ట హత్య కేసును

# ఛేదించిన పోలీసులు

- అనుమానంతో వేధిస్తున్నాడని హత్య చేయించిన రెండవ భార్య
- హత్యలో పాల్గొన్న ఆరుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

2 లో



# సన్నద్ధం!

ఏ వర్గానికి ఎంత శాతం రిజర్వేషన్లు అన్నదానికి అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు రాష్ట్ర స్థాయి లో రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. మండల పరిషత్ అధ్యక్ష పదవులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక స్థానాలకు జిల్లా స్థాయి లో రిజర్వేషన్లు ఖరారవుతాయి. ఎంపిటిసి స్థానాలు, సర్పంచ్ లు, వార్డులకు మండల స్థాయి లోనే రిజర్వేషన్లు ఖరారు చేస్తారు.

## జెడ్పీటీసీ, ఎంపిటీసీ స్థానాలు ఖరారు...

హనుమకొండ జిల్లాలో జెడ్పి 1 కాగా జెడ్పిటీసీ స్థానాలు 12, ఎంపిపి స్థానాలు 12, ఎంపిటిసి స్థానాలు 129 గా ఖరారు చేశారు. జనగామ జిల్లాలో జెడ్పి1, జెడ్పిటీసీ లు 12, ఎంపిపి స్థానాలు 12, ఎంపిటిసి స్థానాలు 134 గా ఖరారు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జెడ్పి 1, 12 జెడ్పిటీసీ, 12 ఎంపిపి, 109 ఎంపిటిసి స్థానాలుగా ఖరారు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో జెడ్పి 1, జెడ్పిటిసి 18, ఎంపిపి స్థానాలు 18, ఎంపిటిసి స్థానాలు 193 గా ఖరారు చేశారు. ములుగు జిల్లాలో జెడ్పి 1, 10 జెడ్పిటిసిలు, 10 ఎంపిపి, 83 ఎంపిటిసి స్థానాలు ఖరారు చేశారు. వరంగల్ జిల్లాలో 1 జెడ్పి, 11 జెడ్పిటిసి, 11 ఎంపిపి, ఎంపిటిసి స్థానాలు 130 గా ఖరారు చేశారు.

## పంచాయతీ ఎన్నికల కోసం..

సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సాయంత్రం వరకు ఉంటుంది. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉన్నా సరిపోతుంది. పంచాయతీ ఎన్నికలు భిన్నంగా ఉంటాయి. దీనికి ఓటర్ల విభజన కీలకం. స్థానిక ఎన్నికల్లో మధ్యాహ్నం వరకు పోలింగ్, అనంతరం ఓట్ల లెక్కింపు ఒకే రోజు ఉంటుంది. అందుకని బూత్ లలో తక్కువ ఓటర్లు ఉండేలా విభజిస్తారు. ప్రస్తుతం ఒక్కో పోలింగ్ బూత్ కు 150 నుంచి 180 మంది ఓటర్లు ఉండేలా విభజించారు. గ్రామ పంచాయతీల్లో మొత్తం ఓటర్ల ను లెక్కించి వార్డులను పరిగణలోనికి తీసుకొని ఆ లెక్కన బూత్ లు ఏర్పాట్లు చేస్తారు. అదనంగా కొత్త ఓటర్లు నమోదు అయితే వారిని అనుబంధ జాబితాలోకి తీసుకుంటారు. వాటిని చివరి బూత్ లకు కేటాయిస్తారు..

# రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం..



గోవిందరావుపేట, జులై 16 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రం లోని శ్రీ వాసవాంబ రైస్ మిల్లులో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గన్ని బ్యాగులు, ధాన్యం బస్తాలు, కొన్ని బియ్యం బస్తాలు కాలిపోయాయి. అగ్నిప్రమాద విషయం తెలుసుకొని అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొని వచ్చారు. ఈ ప్రమాదంలో లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు మిల్లు లీజుకు తీసుకొని నడుపుతున్న చంద్రశేఖర్ తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని పసర సీఐ గద్ద రవీందర్, ఎస్సై అచ్చ కమలాకర్లు పరిశీలించారు.



# బోసిపోయిన గణప సముద్రం



మొదటి పేజీ తరువాయి..

మిషన్ భగీరథ నీటిని పీల్చేస్తుండడంతో సరస్సులో నీటిమట్టం భారీగా తగ్గింది. మొత్తం సరస్సు సామర్థ్యం 30 అడుగులు కాగా ప్రస్తుతం 14 అడుగుల నీరు మాత్రమే సరస్సులో నిల్వ ఉంది. ఇప్పటికే సాగునీటి కోసం కాలువలు విడుదల చేయడంతో నీటిమట్టం తగ్గుతూ వస్తుంది. మే నెలలో భారీ వర్షాలు కురవడం వల్ల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సీజన్ పై ఎన్నో ఆశలు పెట్టుకొని వరి నార్లు పోసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. సుమారు రెండు నెలలుగా భారీ వర్షాలు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. నార్లు ఎదుగుతున్నప్పటికీ సరస్సులో సమృద్ధిగా నీరు లేకపోవడంతో రైతాంగానికి ఎటు పాలు పోని పరిస్థితి ఏర్పడుతుంది. గత వ్యవసాయ సీజన్ లో అతివృష్టి వల్ల నష్టపోయిన రైతులకు ఈ సీజన్ లో అనావృష్టి సంభవించే పరిస్థితి కనిపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సరస్సును రిజర్వాయర్ చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి

అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం ప్రారంభించారు. గణప సముద్రం సరస్సు నుండి సుమారు నాలుగు మండలాలకు త్రాగునీటిని అందిస్తున్నారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో పాటు రామప్ప సరస్సు నుండి దేవాదుల నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా బుద్ధారం వంగపెల్లి వాణి చెరువు నుండి గణప సముద్రం సరస్సుకు నీటిని తరలించాల్సి ఉండగా ఇప్పటివరకు అది అమలుకు నోచుకోలేదు. ప్రతిరోజు మిషన్ భగీరథ పథకానికి పెద్ద ఎత్తున నీటిని తరలిస్తుండడంతో చెరువు చిన్న కుంటలా మారింది. మిషన్ భగీరథ పథకం ప్రారంభం కాకముందు ఒకసారి చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటే మూడు పంటలు పండేవి కానీ



మిషన్ భగీరథ పథకం వల్ల రైతులకు సాగునీరు అందడం లేదు. గత ప్రభుత్వంలో పదేళ్లు గడిచినా ప్రస్తుత ప్రభుత్వంలో రెండేళ్లు కావస్తున్నా ఇప్పటివరకు రామప్ప నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా సరస్సుకు నీరు రాకపోవడంతో రైతులు పంటలపై ఆశలు వదులుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికైనా గ్రావిటీ కెనాల్ ద్వారా సరస్సుకు నీటిని తరలించి రిజర్వాయర్ గా మార్చాలని గణప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

మొదటి పేజీ తరువాయి..



స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐలు నవీన్కుమార్, లవణ్కుమార్, శివ పాల్గోన్నారు.





# అసోసియేషన్ బలోపేతానికి ఎల్లవేళలా తోడుంటాం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 16, మేజర్ న్యూస్ (సూర్య): అసోసియేషన్ బలోపేతానికి ఎల్లవేళలా తోడుంటామని ఎన్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ ఆనందం, సెక్రటరీ కుమారస్వామి తెలిపారు. ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సమావేశం కు వారు హాజరయ్యారు. వారి సమక్షంలో జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ (రీ.నెం.621/ 2014) కమిటీ ఎన్నికలు జరిగాయి. మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ గా బంధు యాకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుల సూరిబాబు, సెక్రటరీగా గంధం సునీల్ , వైస్ ప్రెసిడెంట్ గా హనుమకొండ మధు, ట్రెజరర్ గా నరేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఈ కార్యక్రమానికి డి ఈ పి. విజయ్, టెక్నీకల్ డి ఈ ఈరాలాల్,హాజరై నూతన కమిటీ ని అభినందించారు.

## పశువులను తరలిస్తున్న రెండు వాహనాలు సీజ్

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి





తాడ్వాయి జూలై 16మేజర్ న్యూస్ సూర్య : నిబంధనలకు విరుద్ధంగా మూగజీవాలను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం తాళ్లతో కట్టేసి మూగ జీవాలను హింసిస్తూ,ఎలాంటి మేత ,నీరు ఏర్పాటు చేయకుండా అధికంగా పశువులను వాహనాల్లో ట్రాన్స్పోర్ట్ చేస్తన్న రెండు వాహనాలను సీజ్ చేసి, నలుగురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసిట్లు ఆయన తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ఇంద్రనాగార్ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,కానిస్టేబుల్ లు రజినీకర్,వెంకట్,రమేష్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ఉంటేనేబిల్లుల చెల్లింపు

### గ్రేటర్ కమీషనర్ చాహత్ బాజ్ పాయి

### కొత్తపేట పైడిపల్లి, నవభారత్ కాలనీ ప్రాంతాల్లో

### పూర్తయిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన

వరంగల్ టౌన్, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధిపనులలో నాణ్యత ఉంటేనే బిల్లులచెల్లింపు జరుగుతుందని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం బల్దియా పరిధిలోని





వర్ధన్నపేట నియోజకవర్గంలోని కొత్తపేట పైడిపల్లి, నవభారత్ కాలనీ ప్రాంతాల్లో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తపేట పైడిపల్లి, నవభారత్ కాలనీ ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గతరోడ్లు, డ్రైన్ల నాణ్యత, రోడ్ వెడల్పు, లోతు పరిశీలించారు. ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతలో లోపం ఉంటేబిల్లులలో కోతలు విధిస్తామని పేర్కొన్నారు. కమిషనర్ వెంట ఈఈ సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పిఎంఈ ఆనంద్ వోలేటి, డిఈ రవి కిరణ్, ఏఈ లు తదితరులు ఉన్నారు.

# రాస్తారోకో వ్యాఖ్యలపై కాంగ్రెస్ కౌంటర్

### అభివృద్ధిపై ఆరోపణలు తగవు

### మీడియా సమావేశంలో పార్టీ శ్రేణులు

రేగొండ/కొత్తపల్లి గోరి, జూలై 16, మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లిగోరి మండలంలో భారాస మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి మంగళవారం నిర్వహించిన రాస్తారోకోపై ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ బలంగా స్పందించింది. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ...మండల ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయం. కానీ ఆ తరువాత అభివృద్ధిని అగౌరవపరచడం సరైంది కాదు. ప్రజల్లో అపోహలు కలిగించకుండా, చక్కటి రాజకీయ విలువలతో ముందుకెళ్లాలని తెలిపారు. అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. అలాగే ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ... ప్రజలు ఎవరు ఏమి మాట్లాడుతున్నారో కాదు.. ఎవరు నిజంగా పనిచేస్తున్నారో గమనిస్తున్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యలపై స్పందన మాత్రమే ప్రజల విశ్వాసం పొందే



మార్గమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పున్నం రవి, సుధనబోయిన ఓం ప్రకాష్, పట్టేం శంకర్, గండి తిరుపతి గౌడ్,పానుగోటీ వీరబ్రహ్మాం, తోకల సురేందర్ రెడ్డి, తోట్ల రవీందర్, బండి రమేష్, మొళుగూరి శ్రీనివాస్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

నడికుడ జులై 16 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య రాయపర్తి పీహెచ్సీ పరిధిలో పర్యటన చేశారు.మొదట ఆరోగ్య ఉప కేంద్రము నార్లాపూర్ చర్లపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయని పరిశీలించారు. ఉపకేంద్రం నకు వచ్చిన లబ్ధిదారులను రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను రిపోర్టులను పరిశీలించారు. నార్లాపూర్ సబ్ సెంటర్లో విద్యుత్తు సౌకర్యం లేదని సిబ్బంది దృష్టికి తీసుకురావడం జరిగింది. విద్యుత్ సౌకర్యము త్వరలోనే పునరుద్ధరించేటట్టుగా చేస్తానని డిఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. తదనంతరము చర్లపెల్లి ఉపకేంద్రమును సందర్శన చేసి ఉపకేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవలను అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అందుతున్న సేవలను సరైన రికార్డులలో పొందుపరచాలని ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు. తదనంతరము ప్రతి బుధవారము ప్రతి పి హెచ్సి లో నిర్వహిస్తున్న సిబ్బంది సమావేశమునకు రాయపర్తి పీహెచ్సీకి అటెండ్ అయి తగు ఆదేశాలను ఇచ్చారు. సీసనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తం గా వుండాలని అన్నారు.ప్రతి ఆశ కార్యకర్తలు మరియు హెల్త్ అసిస్టెంట్ లు ఏఎన్ఎంలు ప్రతి రోజు గృహ సందర్శన చేసి ఫీవర్ కేసులకు చికిత్స అందించాలని అన్నారు. కంఠత్మకూర్ గ్రామం లో ఎక్కువ ఫీవర్ కేసులు వస్తున్నాయని వెంటనే స్పెషల్ ఫీవర్ సర్వే చేపట్టి చికిత్స అందిం



చాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీ వివరాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రతి మహిళ గర్భిణీ స్త్రీ ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీ అయ్యే విధంగా బర్త్ ప్లానింగ్ చేయాలని ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. టిబి ముక్త భారత్ ప్రోగ్రాంలో భాగంగా 17 18 19 తేదీలలో పరకాల సివిల్ హాస్పిటల్ లో టీబీ లక్షణాలు గలవారికి మరియు టీబీ వ్యాధి బారిన పడే గ్రూపుల ను వారిని గుర్తించి ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో టీబీ మందులు వాడిన వారికి వారి కుటుంబ సభ్యులకు మరియు వారితో కాంటాక్ట్ ఉండే కుటుంబ సభ్యులకు, డయాబెటిక్ వ్యాధి మందులు వాడే వారికి పొగాకు మద్యపానము సేవించే వారికి గుర్తించి వారిని పరీక్ష నిమిత్తం మోటివేట్ చేసి పరకాల సివిల్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పరకాల సివిల్ హాస్పిటల్ లో వచ్చే మూడు రోజులు నిర్వహించే టీబీ పరీక్షలను క్యాంపులను ప్రజలు అత్యధికంగా వినియోగించుకొని అవసరం ఉన్నవారికి ప్రైవేట్ హాస్పిటల్ లో పరీక్షలు చేసేందుకు సిద్ధం చేసామని అన్నారు ఎక్స్రే మరియు ఇతర పరీక్షలు ఆరోగ్య సేవలను పొందవలసిందిగా ప్రజలను కోరినారు. ఇట్టి మీటింగులో రాయపర్తి పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ కొక్కొండ దివ్య పల్లె దావకాన డాక్టర్లు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంట మొదటి కోత**

**ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

వేలేరు, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి



కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు, స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు. వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. అకాల వర్షాలు వడగండ్లు, కోతుల బెడద,పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు ఆ పంట సాగు దిశగా ముందుకు సాగాలని తెలిపారు. వరి సాగులో నీటి వినియోగం ఎక్కువ అని, అదే ఆయిల్ పామ్ పంట సాగులో నీటి వాడకం



తక్కువగా ఉంటుందన్నారు. అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ గెలల కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. పంట కోతను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగుచేసిన రైతు మంద సారంగపాణి కి కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత, కే ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి, హసన్ పర్తి, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**మహిళల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలని, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అన్నారు. బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసన్ పర్తి మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ప్రమాదభీమా, రుణభీమా, మహి ళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కె ఆర్ నాగరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేం ద్రాలు, ఆర్టీసీ బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘా ల ద్వారా ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యంగా మహిళల ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సంఘాలకు రూ.10 లక్షల రూపాయల ప్రమాద భీమా, రుణ భీమా రూ.22 లక్షలు, బ్యాంకు లింకేజీ రూ. 40 కోట్ల 45 లక్షలు, వడ్డీ లేని రుణాలు రూ.7 కోట్ల 76 లక్షలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3532 మహిళా సంఘాలలో 39,212 మంది సభ్యులున్నారని పేర్కొన్నారు. మహిళలు తలుచుకుంటే చే యలేనిది ఏమీ ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాభ్యాసం వరకు అన్నింటిలోనూ మహిళలు





ముందుం టారని తెలిపారు. గత పది సంవత్స రాల కాలంలో గత ప్రభుత్వం మహిళల కు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయనున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తికి వాణిజ్య, వ్యాపార, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని, రెండు వందల లోపు ఉచిత విద్యుత్తు, రూ.500 లకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో ఇప్పటివరకు 1010 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు 3850 మందిని అదనంగా రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేసి మొత్తం 4860 నూతన రేషన్ కార్డులు సభా వేదిక ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని అన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం; జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా క్యాంటీన్లు, వడ్డీలేని రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టు పనులతో పాటు త్వరలో వర్ధన్నపేట మండలం లోని కాట్రీయాల మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సెర్ప్ డైరెక్టర్ నవీన్, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీవోలు కౌసల్యాదేవి, మెనా శ్రీను,ఆర్టీఓ సత్యపాల్ రెడ్డి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నాలుగు మండలాల సింగిల్ విండో చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### జిల్లా కలెక్టరేట్ లో టీబీ పేషంట్లకు న్యూట్రిషియన్ కిట్లను పంపిణీ చేసిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 16 , మేజర్ న్యూస్ సూర్య: క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 20 న్యూట్రిషియన్ కిట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టీబీ పేషంట్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని, అలాగే చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని తెలిపారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని వారికి చికిత్స సమయంలో పోషణ సహకారంను అందించినట్లయితే సమాజంలో క్షయ వ్యాధిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని దానికి అందరి సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన



కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్, ప్రసన్నకుమార్, మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్,జిల్లా టిబి కోఆర్డినేటర్లు సుష్మ , నగేష్, సూపర్వైజర్ విజయ్, హెల్త్ విజిటర్ అంజమ్మ ,సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులోని దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



స్టేషన్ ఘనపూర్, జులై 16,మేజర్ న్యూస్(సూర్య):రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్టేషన్ ఘనపూర్, చిల్పూర్ మండల తాసిల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారు,ఏ విధంగా చేస్తున్నారు అని తహసీల్దార్లను అడిగి తెలుసుకొన్నారు.వాటినిక్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ త్వరగా అయ్యేలా పలు సూచనలు ఇచ్చారు. సీసీఎల్ఏ కమిషనర్ ఆదేశాల మేరకు పది రోజుల్లో దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ లు వెంకటేశ్వర్లు,సరస్వతి,ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్



తొర్రూర్ జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలో ఎస్సై గొల్లమూడి ఉపేందర్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. అన్నారం రోడ్ చౌరస్తాలో, పలు వాహనాలను నెంబర్ ప్లేట్లు వాహనానికి సంబంధించిన పత్రాలను ఆయన పరిశీలించారు. బుధవారం ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని కూడా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డుపై తిరిగినట్లు కనిపిస్తే వాటిని సీజ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని, ఆయన సూచించారు. తల్లిదండ్రులు ఎవరైనా బాధ్యత రహితంగా మైనరు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ పరమేశ్వర్, బావ్ సింగ్, రామచంద్రు కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య జవాన్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

### నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: పారిశుద్ధ్య జవానులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయి కలిసి పారిశుద్ధ్య జవాన్లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య జవాన్ల సేవలు వెలకట్ట లేనివని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మన సమాజానికి వెన్నెముక వంటి వారిని తెలిపారు.పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ వీధులు, మురికి వాడలను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం ద్వారా వ్యాధులు రాకుండా చూడాలన్నారు. జవాన్లు ప్రతిరోజు నాలుగు సార్లు బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని, మ్యానువల్ గా హాజరు పరిగణించబడదని తెలిపారు. 100 శాతం ఇంటింటి నుండి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడంతో పాటు ఏ వార్డులో సేకరించిన చెత్తను అదే వార్డులో విండ్రో కంపోస్ట్ చేయాలన్నారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ తడి పొడి చెత్త పై నగరవాసులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి డివిజన్ కు ఇద్దరు జవాన్లు మాత్రమే ఉండాలని, బదిలీ వర్కర్ల అటెండెన్స్ ఇచ్చినట్టు చర్యలు తీసుకొంటామని అన్నారు. 15 రోజులు విధులకు గైరు హాజరు అయిన ఔట్ సోర్సింగ్ జవాన్లను విధుల నుండి తొలగించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు డ్రైనేజీలను శుభ్రం చేయాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు , ఇన్స్పెక్టర్లు జవాన్లు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పాండవుల గుట్ట హత్య కేసును ఛేదించిన పోలీసులు



## అంగన్వాడి కార్యకర్తగాగొప్ప సేవలందించిన వ్యక్తి చిర్ర లక్ష్మీనర్సమ్మ

### ఇంచార్జ్ ఎంపీడీవో పద్మ

### లక్ష్మి నరసమ్మను సన్మానించినఅంగన్వాడి ఉద్యోగులు



నెల్లికుదురు జూలై16 మేజర్ న్యూస్(సూర్య): గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కార్యకర్తగా ఉత్తమ సేవలందించిన గొప్ప వ్యక్తి లక్ష్మీనరసమ్మ అని ఇంచార్జ్ ఎంపీడీవో పద్మ అన్నారు. బుధవారం మండలం లోని నైనాల గ్రామంలోఎంపీయుపిఎస్ పాఠశాల,మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్స వసభలో అంగన్వాడి కార్యకర్తగా విధులు నిర్వహించిఉద్యోగ విరమణ పొందినలక్ష్మీ నరస మ్మనుశాలువా కప్పి సత్కరించారు.ఈసభకు ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎంపీడీవో పద్మహాజరై మాట్లాడుతూ గ్రామంలో ఆమెఅందించిన సేవలు చిరస్మరణీయమని, ఎంతో ఉన్నతంగా సేవలం దిస్తూ అందరితో సన్నిహి త్యంగ మెలిగినందుకుఎప్పటికీఅందరిలో ఒక గుర్తింపు ఉంటుందని అన్నా రు. ఆమె మిగతా జీవితాన్ని సంతోషంగాగడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు,సోమయ్య, రాంబాబు,మండల రాజు రాకేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్,అంగన్వాడి టీచర్లు హైమావతి సోమలింగేశ్వరమ్మ, సక్కుబాయి, మానుకోట టైమ్స్ న్యూస్ ఛానల్ సీఈఓ బొడ్డు అశోక్, గ్రామ నాయకులు పెరుమాండ్ల ఉపేం దర్,చిర్ర శ్రీనివాస్,డాక్టర్ యాకయ్య,తోట నరసయ్య,ఆవుల సాయిమల్లు ,కర్ణాకర్, చిర్ర వెంకన్న,బత్తిని నవీన్,యాసంవెంకటేశ్వర్లు,బత్తిని మహేశ్వరి, చిర్ర భగత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన సైబర్ క్రైమ్ నూతన ఏసిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 16 , మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వరంగల్ విభాగం నూతన ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన గిరికుమార్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పెండింగ్ సైబర్ క్రైం కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఏసీపీ కి సూచించారు.

### అనుమానంతో వేధిస్తున్నాడని హత్య చేయించిన రెండవ భార్య

### హత్యలో పాల్గొన్న ఆరుగురి అరెస్ట్

### వివరాలు వెల్లడించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు

రేగొండ,జూలై 16, మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండలం పాండవుల గుట్ట లో జరిగిన హత్య కేసును ఆరు రోజుల్లోనే రేగొండ పోలీసులు ఛేదించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు హత్య వివరాలను వెల్లడించారు. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు బుగులోని గుట్టల వద్ద ఈ నెల 10 న కొంపల్లి గ్రామానికి చెందిన రవి హత్య కేసులో నిందితులైన ఆరుగురిని గురువారం అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్టు డిఎస్పీ సంపత్ రావు తెలిపారు. కేసు పూర్తి వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొంపల్లి గ్రామానికి చెందిన రేణుక అనే మహిళ తో రవి అక్రమ సంబంధం ఏర్పర్చుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. రవి మొదటి భార్యకు ఇద్దరు కుమారులు ఉండగా రేగొండ మండలంలోని జూబ్లీనగర్ గ్రామంలో నివసిస్తుంది. కాగా కొంత కాలంగా రేణుకను మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో రవి తరచూ వేధిస్తుండేవాడని తెలిపారు. మానసికంగా, శారీరకంగా హింసించడం చేస్తు ఉండే వాడని ఈ విషయం పై పలు మార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికి రవి ప్రవర్తన లో మార్పు రాకపోవడంతో రేణుక ఆమె మొదటి భర్త కొడుకు శ్రీకర్, కొంపల్లి గ్రామస్తుడు శ్రీపాల్ ముగ్గురు కలిసి రవిని హత్య చేయాలని పథకం పన్నారు. ఈ పథకంలో భాగంగా శ్రీకర్ రేగొండ మండలం దమ్మన్నపేటకు చెందిన బొమ్మకంటీ ఉదయ్ చందర్ ను సంప్రదించి రవిని హత్య చేయడానికి సహాయం కోరాడు. ఉదయ్ చందర్ తన బంధువులైన దమ్మన్నపేట గ్రామానికి చెందిన సందీప్, నరేష్ లను సంప్రదించి రూ.1,50,000 ఒప్పందం కుదుర్చుకున్నారు. కొంపెల్లి గ్రామానికి చెందిన జెన్ కో లో సెక్యూరిటీ గార్డు చేసే శ్రీపాల్ ఈ ఒప్పందంలో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. మొదట రూ.25 వేలు నగదు, రూ.14 వేలు రూ.3వేలు రూ.10 వేలు గూగుల్ పే ద్వారా ఉదయ్ చందర్ కు అందించినట్లు పేర్కొన్నారు. రవిని హత్య చేసేందుకు హన్మకొండలో సురేష్ కు చెందిన మారుతి సుజుకి డిజైర్ కారు అద్దెకు తీసుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామ శివారులోని పాండవుల గుట్టల్లో రవిని హత్య చేసేందుకు పాతపల్లి శ్రీకర్, బొమ్మకంటి ఉదయ్, పసుల సందీప్, ములుగురి నరేష్, కాయిత శ్రీపాల్, పాతపల్లి రేణుక లు పథకం ప్రకారం రవిని కారులో ఎక్కించుకొని నీ మొదటి భార్య కొడుక్కి ఉద్యోగం ఇప్పిస్తామనీ నమ్మించి కొంపల్లి శివారు లోని వైన్ షాప్ వద్ద మద్యం సేవించి నిందితులు తాగినట్టు నటిస్తూ అర్ధరాత్రి తిరుమలగిరి బుగులోని గుట్టల వద్ద రవిని తాడుతో ఉరి వేసి ఊపిరాడాకుండ చేసి హత్య చేశారు. శవాన్ని చెట్ల పొదల్లో విసిరేసి రవి జేబులో ఇరవై వేల రూపాయలు తీసుకోని హత్యకు ఉపయోగించిన తాడు సమ్మక్క సారక్క గద్దెల వద్ద పడేసి వెళ్లారని తెలిపారు. రవి హత్య అనంతరం మొదటి భార్య బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి సంపత్ రావు తెలిపారు. నిందితులు హన్మకొండ లో తలదాచుకున్నారనీ బుధవారం రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ సిబ్బంది తో చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో అనుమానాస్పదంగా కనబడడంతో అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. శ్రీకర్ సెల్ ఫోన్ లోని ఫొటోలు ఆధారాలు స్వాధీనం చేసుకొని శ్రీకర్ వాగ్మూలం ఆధారంగా హత్య జరిగిన స్థలం నుండి తాడు వివరాలు సేకరించామని వివరించారు. ఈ సమావేశంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్, రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్, రెండవ ఎస్సై మహమ్మద్ షా ఖాన్, ట్రైనీ ఎస్ఐ దివ్య, పోలీస్ సిబ్బంది లింగమూర్తి గౌడ్, సట్ల ప్రవీణ్ కుమార్, మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాలీ యూనియన్ కమిటీ ఎన్నిక

చిట్యాల, జులై 16 మేజర్ న్యూస్: 775 మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం ఆవ రణలో బుధవారం లక్ష్మీనర సింహ మినీ ట్రాలీ యూనియన్ కమిటీ ని ఎన్నుకున్నారు. ట్రాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు అంబాల రాజు, అధ్యక్షులుగా వేముల రాజు, ఉపాధ్యక్షులు గా పిట్టల నాగరాజు, కోశాధికారిగా నిమ్మల నరేష్, ప్రధాన కార్యదర్శి మోత్కూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కంచు కుమార్, సభ్యులుగా తాటిపల్లి శ్రీనివాస్, టేకు వేణు, తాటికంటి రాజు, సాదుల తిరుపతి, ఏకు కిషన్, చేర్ల చందు, మోటం రాజు, కనుకుంట్ల అనిల్, పుల్ల శ్రీకాంత్, చెక్క విజేందర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేముల రాజు మాట్లాడుతూ ట్రాలీ యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నాడు. ప్రతి ఒక్క వాహనదారుడు సురక్షితంగా డ్రైవింగ్ చేయాలని, అన్ని కాగితాలను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు మల్లేష్, ప్రశాంత్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి









### నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ టౌన్, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: కార్మికులు పని చేయడంతో పాటు ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో డి స్లడ్జింగ్ ఆపరేటర్లు డీ ఆర్ సి సి రాక్ పిక్కర్స్ తో 'నమస్తే' కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశం లో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన వారిని శాలువాలతో సత్కరించి అర్హులకు ఒక్కరికి రూ 5 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కార్డు లను, పి పి ఈ కిట్ లు, గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాక్ పికర్స్, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ ఆపరేటర్లు తమ పిల్లలకు ఉన్నత చదువులు చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కృషి చేయాలన్నారు. దానికి కావలసిన సహాయ సహకారాలు బల్దియా నుండి అందజేస్తామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్డులను సద్వినియోగం చేసుకోని ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,ఏం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి



### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూలై.16, మేజర్ న్యూస్ (సూర్య): విజానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంత మైన సమాజానికి గ్రంథాలయాలు ఎంత గానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి , గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



కాజీపేట, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లో నిర్వహిస్తున్న పలు రికార్డును సిపి పరిశీలించడంతోపాటు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పార్కింగ్ ఏర్పాట్లు, సిబ్బంది పని తీరుపై కూడా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్నను అడిగి తెలుసుకున్నారు

# భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

### పిల్లల అవసరాలకు తగ్గట్టు వసతులుండాలి

### దివ్యాంగ పిల్లలకు అండగా భవిత కేంద్రాలు

### అభివృద్ధి పనులను త్వరగ పూర్తి చేయాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

స్టేషన్ ఘనపూర్,జులై 16,మేజర్ న్యూస్(సూర్య): భవితకేంద్రాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగాభవిత కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి, పిల్లల సామర్థ్యాలను కలెక్టర్ తెలుసుకున్నారు టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించికొన్ని మార్పులు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి డి.ఈ సతీష్ కు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను మంజూరు చేశామన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇవిదివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయన్నారు. అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల



నమోదు సంఖ్యను పెంచాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇచ్చామన్నారు పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చ్ లో పంపిణీ చేశామన్నారు. త్వరలో డిజిటలైజేషన్ కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా పేర్కొన్నారు.సాధారణ విద్యార్థులతో పాటు భవిత కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.అన్ని భవిత కేంద్రాలలో పిల్లల విద్య కి తగ్గట్టు వారికి నచ్చే విధంగా ఆకర్షణీయంగా ఉండేలా పెయింటింగ్ లు వేయిస్తున్నామ న్నారు. దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్స్ నిర్మాణాలు ఉండాలన్నారు. భవిత కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులడు మిసరగండ్ల సంపత్ కుమార్, భవిత కేంద్ర టీచర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

### రైతులకు ఆయిల్ పామ్ సాగు, ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి జూలై 16 (మేజర్ న్యూస్): జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమని వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్త కృషితో 2025-26 సాగు లక్ష్యాలను పూర్తి చేయాలనీ తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి వారిగా సాగు లక్ష్యాలను నిర్దేశించి, పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు. జిల్లాలో మండలాల వారిగా ఏఈఓ క్లస్టర్ వారిగా 5 ఎకరాలు పైబడిన రైతుల వివరాలను, బోరు సౌకర్యం కలిగిన రైతులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 5000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయాలని, నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ, ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ప్రైవేటు వైద్యుల సహకారం తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 16 మేజర్ న్యూస్ సూర్య:జిల్లాలో టీబీని వ్యాధిని నిర్మూలించడలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో టీబీ



ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, సింగరేణి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు.టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతోపాటు ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1695 మందికి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. జూన్ 9 జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల్లో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయాల్సి ఉందని, ఐదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్ రేకేంద్రాలున్నాయని, వీటి వల్ల నిర్ణీత వ్యవధిలో పరీక్షలు పూర్తి చేయలేకపోతున్నామని ప్రయివేటు వైద్యులు, ఎక్స్ రే కేంద్రాల నిర్వాహకులు సహకారం అందించాలని సూచించారు.టీబీ వ్యాధి గ్రస్థులను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీబీ నిర్ధారణలో ఎక్స్ రే, నాట్ పరీక్షలు చేయాల్సి ఉందని తెలిపారు. గుర్తించిన కేసులను డిజిటల్ నిక్షేపణ యాప్ నిక్షయ్ లో నమోదు చేయాలని, వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించే లక్ష్యంతో నిక్షయ పోషణ యోజనకు మద్దతు ఇవ్వాలని వైద్యులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ సోకిన వ్యక్తులనుగుర్తించిన వారి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రైవేట్ ఆస్పత్రుల సమాచారం మేరకు రోగి నివసించే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధి వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ



సమావేశంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర్లు, ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీదేవి, డా ఉమారాణి, ఐఎంఏ ప్రెసిడెంట్ డా కిరణ్ కుమార్, సింగరేణి సూపరింటెండెంట్ డా గోపి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, డెమో శ్రీదేవి, ఎక్స్ రే యూనిట్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం | 17 | జూలై | 2025

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, జూలై 16, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామ పరిధిలో 6కోట్ల 34లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగు నీటి పైప్ లైన్, వాటర్ సంప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు బుధవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా 2కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి నుండి రాంపూర్ గ్రామం వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. రాంపూర్ గ్రామంలో ప్రతీ గల్లీలో సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కోటి 24లక్షలతో సంప్ నిర్మాణం చెసుకుంటున్నట్లు వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. రాంపూర్ , స్టేషన్ పెండ్యాలలో స్మశాన వాటికలు కావాలని మేయర్ ప్రత్యేక దృష్టితో మంజూరు చేయాలనీ కోరారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనికి గ్రామస్తులు సహకరించాలని తెలిపారు. ఏ ప్రభుత్వంలో అభివృద్ధి





జరుగుతుందో ప్రజలు గమనించాలని పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డిఈ ఇతర బల్దియా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

---

### 23న జిల్లా ములుగు జిల్లా కేంద్రానికి

## మందకృష్ణ మాదిగ రాక

### మల్లంపల్లి మండల కేంద్రంలో

### వి హెచ్ పిఎస్ అత్యవసర సమావేశం



జెడిమల్లంపల్లి, జులై 16, (మేజర్ న్యూస్ సూర్య) : కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6వేలు, వృద్ధులు, వితంతువులు 4 వేలు పెన్షన్ ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు జిల్లా ఇన్చార్జి చాతల రమేష్ మాదిగ, ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వి హెచ్ పి ఎస్ మండల కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వి హెచ్ పి ఎస్ మండల నాయకులు బొమ్మన రాజయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చాతల రమేష్ మాదిగ, మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ హాజరై మాట్లాడారు. వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పట్టించుకోవడం లేదన్నారు. వికలాంగులను, ఆసరా పెన్షన్ దారులను ఏకం చేసి ఆగస్టు 13న ఎల్బి స్టేడియంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ , విహెచ్పిఎస్ మండల నాయకులు కోడి ప్రబల, రాజయ్య, ముత్యాల మమత, సాంబలక్ష్మి, ముత్యాల గీస్మా, ఎండి సర్వర్, దుప్పటి శ్రీను, ముత్తునూరి కుమారస్వామి, రాజేందర్, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో నూతన కళాశాల బిల్డింగ్ మంజూరు చేయాలి

### పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి, ఎల్ రవి




వెంకటా పురంనూగూరు జూలై 16 సూర్య మేజర్ న్యూస్ : మలుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులకు నూతన బిల్డింగ్ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో తాసిల్దార్ కార్యాలయంలో ధర్నాఅనంతరం తహశీల్దార్ ఎం వేణుగోపాల్ కి వినతి పత్రం అందచేయటం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో గడిచి దాదాపు నెల రోజులుగా వస్తున్న విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా గత 5,6 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్ల దాకా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు మార్గం ఆగిపోతున్నాయని అన్నారు అదేవిధంగా ప్రైవేట్ కళాశాలలో ఫీజు కడితే సర్టిఫికెట్లు ఇస్తానని విద్యార్థులు భయాందోళన గురిచేస్తున్నారు దాంతోపాటు వెంకటాపురం మండల కేంద్రంలో సుమారుగా కళాశాలలో 250 మంది విద్యార్థులు దాకా విద్యను అభ్యసిస్తున్నారు కానీ బిల్డింగ్స్ సౌకర్యం లేక విద్యార్థులు చదువులు మార్గమధ్యలోనే ఆగిపోయే పరిస్థితి నెలకొంది ఆర్ డిమాండ్ చేశారు అధికారులు నూతన బిల్లింగ్ స్పందించాలని వారు డిమాండ్ చేశారు మండల వ్యాప్తంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు బాత్రూంలో ఫర్నిచర్ ప్లాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఉన్నారు విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన దిగుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కొరుస వంశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






## నా ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధి,

# పేద ప్రజల సంక్షేమం మాత్రమే



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రాష్ట్రంలో దేశానికే ఆదర్శంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు**

**ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం**

**మునుపెన్నడూ లేని విదంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి**

**నెల రోజులలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు ప్రారంభం**

**ప్రతిపక్షాలు రాజకీయ ఉనికి కోసమే ఆరోపణలు చేస్తున్నారు**

**నీతి, నిజాయిగా పని చేయడమే నా ఏకైక లక్ష్యం**



జఫర్ గడ్, జూలై 16 మేజర్ న్యూస్ సూర్య: నాకు స్వంత ఎజెండా లేదు, ఎలాంటి వ్యాపారాలు లేవు, వ్యాపకాలు లేవు, తాగేది లేద, తినేది లేదని నా ఆలోచన అంతా నీతి, నిజాయితీగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని కునూరు గ్రామం వద్ద కునూరు నుండి వెంకటాపూర్ వరకు 2కోట్ల 50లక్షల రూపాయలతో నిర్మించిన 4కిలోమీటర్ల బిటీ రోడ్డును ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.అనంతరం తిడుగు గ్రామంలో 35లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మంచిన సిసి రోడ్డు ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అలాగే కునూరు, తిడుగు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కునూరు ప్రజలు అడిగిన ప్రతి పనిని చేశానని అన్నారు. వెంకటాపూర్ క్రాస్ నుండి వయా రఘునాతపల్లి, కునూరు, కొనాయిచలం మీదుగా జఫర్ గడ్ క్రాస్ 14.5కిలోమీటర్ల రోడ్డు పనులకు 9కోట్ల 50లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వచ్చే ఉగాది నాటికీ రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. 20ఏళ్ల క్రితం ఈ రోడ్డు నేనే వేసానని ఇప్పుడు మళ్ళీ నేనే వస్తున్నాని గుర్తు చేశారు. అలాగే రైతు వేదిక నుండి గర్నేపల్లి వరకు రోడ్డు కావాలని రైతులు అడిగారని త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. ఆకేరు వాగు నుండి కునూరు చెరువుకు కాలువ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని ఏది ఏమైనా వచ్చే యాసంగి నాటికీ కాలువ పూర్తి చేసి నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. కునూరు గ్రామానికి ఇప్పటికే 30లక్షల సిసి రోడ్లు, 10కమ్యూనిటీ హాల్, 20లక్షలు ఆరోగ్య ఉప కేంద్రం మొత్తం 70లక్షలు మంజూరు ఇచ్చానని, గ్రామంలో ఇంకా కావాల్సిన సిసి రోడ్లకు త్వరలోనే మంజూరు చేస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో 35ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వచ్చే జులై నాటికీ గ్రామంలో అన్ని అభివృద్ధి పనులనుపూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తిడుగు గ్రామంలో ఎస్సి కాలనిలో 15లక్షల సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20లక్షల సిసి రోడ్లు మంజూరు ఇస్తానని తెలిపారు. తిడుగు గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక 20ఏళ్లుగా బస్సు సర్వీస్ నిలిచిపోయిందని కానీ గర్నేపల్లి నుండి తిడుగు రోడ్డు మరమ్మత్తు చేయడం వల్ల బస్సు సర్వీస్ మళ్ళీ ప్రారంభం అయిందని అన్నారు. గర్నేపల్లి నుండి తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు అలాగే తిడుగు నుండి కొనాయిచలం వరకు రోడ్డు మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఆకేరు వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించానని త్వరలోనేమంజూరు వస్తుందని అన్నారు. నష్కల్ నుండి వచ్చే ఫిడర్ ఛానల్ బాగు చేయాల్సి ఉందని, త్వరలోనే పనులు పూర్తి చేయించి గ్రామంలోని రెండు పెద్ద చెరువులను దేవాదుల నీటితో నింపే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో మునుపేన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్ధిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నయ్య బోయిన బిక్షపతి, గుజ్జారి రాజు, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, బజ్జూరి కృష్ణమూర్తి, గోపు సోమయ్య, ఎడ్ల వెంకటస్వామి, అయోధ్య, సుధాకర్ బాబు, ఎంపీడీవో సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ శాఖ డి ఈ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## వన మహోత్సవంలో జిల్లా పోలీసులు ముందుండాలి

**భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం**

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వన మహోత్సవం**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 16 మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వనమోత్సవాల్లో జిల్లా పోలీసులు ముందుండాలని భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని





ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే రోల్ మాడల్



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది**

**పేద ప్రజలకు న్యాయం జరిగింది**

**ఉచిత సన్న బియ్యం పంపిణీ ఒక చరిత్ర**

**ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణమాఫీ**

**చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన కడియం**





జఫర్ గడ్, జూలై 16 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని, అలాగే జఫర్ గడ్ మండలంలో 648కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 859 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణి ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చెస్తున్నాయని ఆరోపించారు. చేతకాని వారు, చేయలేనివారు చాలా మాట్లాడుతారని ఏద్దేవా చేశారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఎలా కేసుల పాలు అవుతున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో మునుపేన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో డి ఎస్ వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బానోత్ రాజేష్ నాయక్, కుల్ల మోహన్ రావు డిఎస్ఓ, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్ల క్వారీ-2 లో ఇష్టారాజ్యం

**ఒక్కో లారీ లోడింగ్ కు రూ 2 నుండి 4 వేలు వసూలు**

**టిజిఎండీసి అధికారుల పర్యవేక్షణ లేమికి మామూళ్లే కారణమా?**

**ప్రశ్నిస్తే రోజుల తరబడి పడిగాపులే**

**క్వారీ పై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్ల ఆందోళన, నిరసన**



మల్హర్, జూలై 16 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం– పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి సరిహద్దుల్లో ఉన్న తాడిచర్ల ఇసుక క్వారీ 2 అక్రమ వసూళ్ల బాగోతానికి అడ్డు అదుపు లేదు. ఈ ఇసుక క్వారీ పై టిజిఎండిసి అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం లేకపోవడంతో క్వారీ యజమాని ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ వసూళ్లో అందవేసిన చేయిగా మారింది. ఇక్కడ లారీ లోడింగ్ సక్రమంగా కావాలంటే రూ వెయ్యి రూపాయలు, నిమిషాల వ్యవధిలో లోడ్ కావాలంటే రూ 2 వేల నుండి రూ 4 వేల వరకు క్వారీ యజమానికి వసూళ్లు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. బుధవారం క్వారీ సమీపంలో లారీ డ్రైవర్లు గంట పాటు పెద్ద ఎత్తున రోడ్డు పై బైఠాయించి ఆందోళన, నిరసన కార్యక్రమం నిర్వహించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్వారీ కోసం భూములు లీజుకు ఇచ్చిన రైతుల పేరుతో మభ్య పెడుతు రాత్రికి రాత్రే లోడింగ్ చేస్తూ వేలకు వేలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్వారీలో దాదాపు రోజుకు 100 నుంచి 150 వరకు లారీల వద్ద రోజుకు 2 లక్షల నుంచి 4లక్షల రూపాయల వరకు క్వారీ యజమాని వసూళ్లు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వసూళ్ల దందా గత కొద్ది రోజులుగా జరుగుతున్న టిజిఎండిసి అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. ఐతే లోడింగ్ కు సిరియల్ గా వచ్చే లారీ వద్ద రూ వెయ్యి నుంచి రెండు వేలు వసూలు



చేస్తుండగా వక్రమార్గం నుంచి నిమిషాల వ్యవధిలో లోడింగ్ చేసే లారీలకు మరో క్యూ లైన్ కట్టి రూ 3వేల నుండి 4వేలు సమర్పిస్తు లోడింగ్ చేయించుకుంటున్నారని పలువురు లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. సీరియల్ పద్ధతిలో వచ్చే లారీలు రోజుల తరబడి పడిగాపులు కాయల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత క్వారీ యజమానులను ప్రశ్నిస్తే దిక్కు ఉన్న చోట చెప్పుకోండి అంటూ నానా బూతులు తిడుతూలారీ నెంబర్ నోట్ చేసుకుని కలోడింగ్ కు మరింత జాప్యం చేస్తు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని లారీ డ్రైవర్లు ఆవేదన వెలిబుచ్చారు. తినడానికి తిండి లేక, త్రాగునీరు లేక కొండ దోమల్తో వారం రోజుల పాటు పడిగాపులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ లేమికి మామూళ్లే కారణం అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి తాడిచర్ల క్వారీ 2 నిర్వహకుల పై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేశారు.



## ములుగు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జి. స్వర్ణకుమారి



ములుగురూరల్, జూలై 16 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మెడికల్ కళాశాల ప్రిన్సపల్ గా జి. స్వర్ణకుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ములుగు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేసిన డాక్టర్ బి. మోహన్ లాల్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు బదిలీ కాగా కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ స్వర్ణకుమారి(ఎంబీబీఎస్, ఎండీ(డివిఎల్) పదోన్నతితో ములుగు ప్రభుత్వ మెడికల్ కలాశాల ప్రిన్సిపల్ గా ప్రభుత్వం నియమించగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. వైద్య విద్యలో అనుభవం కలిగిన స్వర్ణకుమారి ఆధ్వర్యంలో ములుగు మెడికల్ కాలేజ్ మరింత అభివృద్ధి బాటలో అడుగులు వేయనుంది అనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. కాగా పదవీబాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణకుమారిని ములుగు మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, హెచ్వోడీలు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

# రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు



### రైతుల లాభసాటి వ్యవసాయంగా పామాయిల్ సాగు..

### తక్కువ పెట్టుబడి అధిక లాభాలు

వెంకటాపురంనూగూరు జూలై 16 సూర్య మేజర్ న్యూస్ : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. అన్నదాతలు గత నాలుగు సంవత్సరాలుగా మిర్చి పంట వల్ల అధిక నష్టాలను చవిచూశారు. అధిక పెట్టుబడి వెచ్చించి తగినంత దిగుబడి రాక వచ్చిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కుదేలయ్యారు. ప్రస్తుతం రైతులు పామాయిల్ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో పామాయిల్ సాగు విస్తారంగా చేపట్టారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహకాలతో అన్నదాతలు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సమకూరుస్తుంది. ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటు వాటి నుండి ఆదాయం లభిస్తుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాదాయాన్ని పొందవచ్చు. ఒక్కొక్క మొక్క ఖరీదు 200 రూపాయలు ఉండగా ప్రభుత్వం సబ్సిడీపై 20 రూపాయలకు అందిస్తుంది. అంతేకాకుండా మొదటి 2 సంవత్సరాలు పాటు పామాయిల్ మొక్కల మెయింటెనెన్స్ కొరకు మూడు నెలలకు ఒకసారి రెండు వేల రూపాయలు చొప్పున రైతు అకౌంట్లో జమ చేస్తున్నారు. పామాయిల్ మొక్కలు నాటిన నాటి నుండి నాలుగు సంవత్సరాల పాటు అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చు. అంతర్ పంటలు సాగు చేసుకోవడం ద్వారా అధిక లాభాలను గడించవచ్చు. పామాయిల్ పంటలో అంతర పంటలుగా



పెసర, మినుము, కంది వంటి పప్పు ధాన్యాలు, మంచిశనగ, వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, పత్తి, జనుము, సర్వే, మంచి గుమ్మడి,బూడిద గుమ్మడి, పుచ్చకాయ,కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తున్నారు. పామాయిల్ లో అంతర పంటలుగా పెసర, మినుము, వేరుశనగ వంటి పంటలను సాగు చేయడం ద్వారా వీటి నుండి సహజంగా నత్రజని సమృద్ధిగా పామ్ ఆయిల్ మొక్కలకు అందుతుంది. తద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించవచ్చు.ప్రస్తుతం ఆయిల్ ఫామ్ లో సర్వే, పత్తి పంటలను ఈ సంవత్సరం అంతర్ పంటలుగా ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారు. పామాయిల్లో అంతర్ పంటగా పత్తి సాగు చేయడం ద్వారా ఒక ఎకరాకు 10 నుండి 15 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడిని పొందవచ్చునని అదేవిధంగా సర్వే పంటను అంతర పంటగా చేపట్టినట్లయితే మూడు సంవత్సరాలకి కటింగ్ కి వస్తుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందుతున్నారు.పామాయిల్ సాగును డైమండ్,చతురస్రం పద్ధతుల్లో సాగుచేపడుతున్నారు. డైమండ్ పద్ధతిలో ఒక ఎకరాకు 57 మొక్కలు చొప్పున చతురస్రం ఆకారంలో ఒక ఎకరాకు 50 మొక్కలు నాటితే సరిపోతుంది. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రోజు నుండి నాలుగు సంవత్సరాలకి దిగుబడిని ఇస్తాయి. ఈ నాలుగు సంవత్సరాలు పాటుగా పామాయిల్ లో అంతర పంటలను సాగు చేసుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడి అధిక లాభాలను గడిస్తున్నారు.పామాయిల్ లో అంతర పంటగా సర్వే పంట సాగు గత ఐదు సంవత్సరాలుగా పామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్నానని సంవత్సరానికి 6 ఎకరాలు చొప్పున ప్లాంటేషన్ చేస్తూ మొత్తం 30 ఎకరాల



పామాయిల్ సాగును చేపట్టినట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ లో అంతర పంటలుగా పత్తి, సర్వే పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. అంతర్ పంటగా సాగుచేసిన సర్వే పంట ద్వారా సంవత్సరానికి రూ లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ లో అంతర్ పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడి అధిక దిగుబడితోపాటు అధిక లాభాలను పొందవచ్చు రైతులు అన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు

### వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు

### పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు

జెడీ మల్లంపల్లి, జులై 16( మేజర్ న్యూస్ సూర్య)ఈరోజు మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో



యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా



చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్, ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరిక ప్రమీలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, , టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్మంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ డివిజనర్ ఇంజనీర్ కలిసిన బిజెపి శ్రేణులు మండలంలోని విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

### బీజేవైఎంరాష్ట్రకార్యదర్శిమదన్ లాల్



నెల్లికుదురుజూలై,16మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతుమదన్ లాల్ అన్నారు. బుధవారం బిజెపిమండలఅధ్యక్షుడుచందురాజ్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ ఇంజనీర్ నూతనంగావిధులోచేరిన సందర్భంగా మర్యాదపూర్వకంగాకలిసిశాలువాతోసన్మానించారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ మదన్ మాట్లాడుతూ నెల్లికుదురు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో విద్యుత్ సమస్యల గురించి డిఈ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందిఅన్నారు. వెంటనే స్పందించిన డిఈ తక్షణమే విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు. తోట రమేష్.కొండ సంపత్ రెడ్డి,ఆకులసోమయ్య, తోట సురేష్,వరిపెల్లి రాముతదితరులు వున్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకమైనది

**- విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకూడదు**

**- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి**

**- సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్**



కమలాపూర్ జూలై 16 మేజర్ న్యూస్ సూర్య :- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తద్వారా ఎన్నో ఫలితాలు పొందవచ్చునని సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన 21 సెంచరీ స్కిల్స్ ప్రోగ్రాంలో భాగంగా హాజరై మాట్లాడారు. జీవితంలో సమయం కంటే విలువైనదేదీ లేదని కానీ చాలా మంది దానినే దుర్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు సమయం విలువను గుర్తించి నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథం అలవర్చుకొని క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితం భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు అడగాలి, వినాలి, అనుసరించాలి అనే మూడు పద్ధతుల ద్వారా విషయాలను అదగతం చేసుకోవాలని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఈ దశలో సరైన దిశా నిర్దేశం లోపించి వాళు రకరకాల ఒత్తిళ్లకు గురవుతారని పేర్కొన్నారు. వీటిని సమర్ధవంతంగా ఎదుర్కొగలిగిన వారే జీవితంలో పైకి ఎదుగుతారని తెలిపారు. టైం మేనేజ్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్, పాజిటివ్, నెగిటివ్ దృక్పథాల గురుంచి విద్యార్థులకు వివరంగా చెప్పారు. విలువలతో కూడిన జీవితాన్ని గడపడమే సంతోషాన్నిస్తుందని ప్రతి ఒక్కరు ఇతరులకు విలువ ఇవ్వడం పుచ్చుకోవడం అలవర్చుకోవాలని కోరారు. పుట్టేటప్పుడు ఎం తీసుకురాలేము అని పోయేటప్పుడు సంపాదించింది ఏది తీసుకువెళ్ళలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా,, అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విద్యార్థులు మానసిక సమస్యలకు లోనవ్వద్దు



భీమదేవరపల్లి, జూలై 16(మేజర్ న్యూస్ సూర్య):విద్యార్థులు మానసిక సమస్యలకు లోనవద్దని సైకియాట్రిస్ట్ డా. ప్రహసిత్ అన్నారు. బుధవారం మండలంలోని గట్లనర్సింగాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో మానసిక సమస్యలు, మాదక ద్రవ్యాల వాడకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ప్రహసిత్ మాట్లాడుతూ.. జ్ఞాపకశక్తి లోపం, పరీక్షల భయం, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం, లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్ తదితర అంశాల గూర్చి వివరించారు. అలాగే గంజాయి, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను గూర్చి తెలియజేశారు. వ్యసనాల విముక్తి నుంచి టెలిమానస్ 14416 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డా. రాజశేఖర్, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలతో ఎండిపోతున్న వరి నార్లు...



**-ట్యాంకర్ లతో వరి నారుకు బిందెలతో నీరు సరఫరా.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 16.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తీవ్ర వర్షా బావ కారణంగా , మండుతున్న ఎండలు రైతుల కండ్లెదుట వరి నారు మడులు ఎండి పోవడం గమనించి వాటర్ ట్యాంకర్ లతో నీటిని తెచ్చి వాటిని తుడుపు తున్నట్లు రైతులు తెలిపారు.వివరాలలోకి వెలితే కస్తూరి నగరం గ్రామంలో కొంత మంది గిరిజన రైతులు 25 కేజీలు జై శ్రీరాం విత్తనాలను సుమారుగా 15 వందలకు కొనుగోలు చేశామని,నారు ఎండి పోయిన తరువాత వర్షాలు పడితే, సమయానికి నారు లేక పోతే పొలం బీడు అవుతుందని వ్యయ ప్రయాసాలను లెక్క చేయకుండా నారుకు బుధవారం నీటిని అందించి బ్రతికిస్తున్నామని తెలిపారు.

# బయ్యారం మండలంలో గంజాయి కలకలం...?



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 16.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు -గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్త పేట పంచాయతీ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరు..? ఎన్ని కేజీలు గంజాయి దొరికిందో..? పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది.దీనిపై ఎస్సై తిరుపతినీ వివరణ కోరగా గాంజా రవాణా చేస్తుండగా కొంత మందిని పట్టుకొని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని తెలిపారు.

# ప్రయివేట్ కు దీటుగా నడుస్తున్న దంతాలపల్లి ఉన్నత పాఠశాల

**- విద్యార్థులకు తరగతి డైరీల పంపిణీ**

**- ఎంఈఓ శ్రీదేవి,ఎస్ ఐ పిల్లల రాజు**




దంతాలపల్లి జులై 16( సూర్య న్యూస్ ) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన ఒరవడి తో.. ప్రైవేట్ పాఠశాల కు దీటుగా రానిస్తున్నదని,దంతాలపల్లి లో విద్యార్థులకు తరగతి డైరీలను,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈ ఓ, ఎం. శ్రీదేవి మరియు స్థానిక ఎస్ ఐపిల్లల రాజు అన్నారు, వారు సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు తరగతి డైరీ నిర్వహించడం మంచి కార్యక్రమం అని అన్నారు, విద్యార్థులు రోజువారీగా చేయవలసిన ఇంటి పనిని సబ్జెక్టులవారిగా పూర్తి చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు ఇలాంటి సౌకర్యాలు కల్పించడం గొప్ప విషయమని ఉపాధ్యాయుల పనితీరును కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణు మాధవ రెడ్డి దంతాలపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ లావణ్య సతీష్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీదేవి మేడం సురేంద్ర గుప్తా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సిపిఐ నేతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి...

కేసముద్రం, జూలై 16:హైదరాబాదులోని శాలివాహన పార్కులో మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కేతావత్ చందు నాయక్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల నాయకులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రకటనను విడుదల చేస్తూ చందు నాయక్ ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ఎర్రజెండా పట్టుకుని పోరాడేవారని అన్నారు. భూ పోరాటంలో తను కీలక పాత్ర పోషించడమే కాకుండా పట్టాలు ఇచ్చినంతవరకు పేద ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు నిర్వహించా రన్నారు. ప్రజా పోరాటాల ను జీర్ణించుకోలేని దుష్టశక్తులు పగబట్టి మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా కారంపొడి చల్లగా క్రింద పడ్డ అతని చాతిపై విచక్షణ రహితంగా గన్నుతో కాల్చి హత్య చేయడం దారుణ మన్నారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ అధికారులు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# భరత్ చందర్ రెడ్డి జీవితం కాంగ్రెస్ పార్టీకి అంకితం..



**మార్కెట్ డైరెక్టర్ ఎండి అయూబ్ ఖాన్..**

**మాజీ ఉపసర్పంచ్ బానోతు వెంకన్న...**

**ఘనంగా భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..**

కేసముద్రం,జూలై 16 : కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి అయూబ్ ఖాన్,ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భం గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటుచేసిన భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్, ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి, భరత్ చందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతు డిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రషీద్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,బాదావత్ శంకర్,మాజీ ఉపసర్పంచ్ రఫీ, మహమ్మద్ నవాజ్ అహ్మద్, రాపోలు శ్రీనివాస్,చెడుపెల్లి ఎలేందేర్,పరకాల కుమార్, బోడ విక్కి, బధ్య,ఉప్పునూతల శ్రీను, సెవల్,మహేందర్ రెడ్డి, కొందండ పాణి,హరి కృష్ణ,ఎండీ సమీర్,ఎండీ రఫీ,సన్నీ,దినేష్,బాల, హనుమ,పిల్లి రమేష్, మహేష్, గొట్టం రమేష్, బాల్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలను అధికారులు ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు





**అధికారులపై మండిపడ్డ మాజీ ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

గూడూరు జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య) సామాన్య ప్రజలను అధికారులు ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని మాజీ ఎంపీ మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లు అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని బారాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని రైతులకు చాలా అన్యాయం జరుగుతుందని కనీసం రైతులకు యూరియా ను కూడా అందించలేని దీన పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని సామాన్య ప్రజలకు న్యాయం జరగట్లేదని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పోయిందని రాబోయే గ్రామ పంచాయతీ ఎంపిటిసి ఎన్నికల్లో భారత పార్టీ విజయకేతనం తప్పక ఎగురవేస్తుందని రాబోయే ఎన్నికల్లో బారాస పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో డబ్బున్న వారిని కాకుండా ప్రజల కోసం అనుక్షణం పనిచేస్తూ ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం పనిచేసే కార్యకర్తను ఎన్నుకుంటామని బారాస పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఎవరికి ఏ కష్టం వచ్చినా కూడా తాము ముందుండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బారస రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎండి ఖాసీం మండల బారాస పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అరే వీరన్న, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం, బారాస మండల నాయకులు నూకల సురేందర్, నరసింహ నాయక్, సంపత్రావు, బానోత్ మోతిలాల్,కటార్ సింగ్, బోడ కిషన్, జిల్లా యాకయ్య, బారాస కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల్వాయి సంజీవరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే...



కేసముద్రం, జూలై 16: కేసముద్రం,మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి మృతిచెందగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం సంజీవరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఎమ్మెల్యేను పరామర్శించిన బిఆర్ఎస్ కార్యకర్తలు





తరిగొప్పుల జూలై 16 మేజర్ సూర్య జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రమాదవశాత్తు కిందపడి గాయాలై శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటుండగా మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం రోజున వారి సగృహానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ యాదవ్ పరమానీ కొమురయ్య యాదవ్ ఆవుల సంపత్ యాదవ్ ఆవుల కనకయ్య యాదవ్ సొంటెక్క మొగలి యాదవ్ సొంటెక్క చంద్రయ్య యాదవ్ సొంటెక్క కనకయ్య యాదవ్ ఎస్ఆర్ల రాజు యాదవ్ గొలుసుల రాజు యాదవ్ గొలుసుల కరుణాకర్ యాదవ్ దేవులపల్లి రవి యాదవ్ పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు






**బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్న ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలు**

**పల్లెలకు పూర్వవైభం రావాలంటే బీఆర్ఎస్ రావాల్సిందే**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

**కామారెడ్డిగూడెం ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ ఏల సుందర్**

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం ఎంపిటిసి క్లస్టర్ పరిధి ఇంచార్జ్ ఏల సుందర్ ఆధ్వర్యంలో కామారెడ్డిగూడెం గొల్లపల్లి మన్ పహాడ్ గ్రామాల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల ఇన్చార్జ్ ధరావత్ గాంధీ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నిలువునా ముంచిందని విమర్శించారు. ఏ వర్గం కూడా ఆనందంగా లేదని అన్నారు. బోగస్ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేషన్‌కార్డుల పంపిణీ, డబుల్ బెడ్రూం, ఇళ్ల స్థలాలు వంటివి ఎన్నికల స్టంట్లు మాత్రమేనని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీఎందుకు వస్తుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు. కాంగ్రెస్ మార్పు పేరుతో ప్రజలను మోసం చేసిందని ప్రజలు అదే స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పితేనే తెలంగాణ పల్లెలకు పూర్వ వైభవం వస్తుందని చెరువులు కుంటలు చెక్ డ్యామ్ లు రిజర్వాయర్లకు నీళ్లు రావాలంటే మల్లి బీఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిందేనని కార్యకర్తలంతా ఐక్యంగా ముందుకెళ్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మాజీ మండల రైతు కో-ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనంతోజు క్రిష్ణమూర్తి మాజీ డైరెక్టర్ లు జోగు సోమనర్సయ్య కుతాటి నరసింహులు మండల పార్టీ నాయకులు కోతి ప్రవీణ్ వంగ అర్జున్ గొడుగు మల్లికార్జున్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ మాజీ సర్పంచ్ బిళ్ల అంజమ్మ యాదవరెడ్డి వర్రే మధు చింత సోమయ్య వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళబోయిన గిరయాదవ్ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్ తీగల సత్యనారాయణ బట్ట సైదులు సీనియర్ నాయకులు మరాఠీ మల్లేష్ మోలుగురి యాకయ్య ఈదునూరి శేఖర్ రెడ్డి మొలుగురి సోమనర్సయ్య ఓడపెల్లి రవి చింత యాదగిరి చింత లక్ష్మయ్య పరుశరా ములు తాళ్లపెల్లి యాదగిరి మరాఠీ క్రిష్ణ బిళ్ల యాదవ రెడ్డి నెల్లుట్ల రత్నాకర్ రావు దావుల వెంకన్న దామెర భిక్షపతి యాదగిరి దానం భిక్షమయ్య బస్వ సోమనర్సయ్య చింతకింది నాగయ్య శ్రీహరి కొల సోమయ్య వేల్పుల మల్లయ్య వెంకీ ఎల్లయ్య లక్ష్మయ్య వర్ర ఏర్రయ్య వెంకన్న దండు సోమయ్య తీగల పరుశరాములు యాదగిరి యాకయ్య బట్ట సైదుల్ యాదగిరి వేణు రామగిరి ఉప్పలయ్య యువజన నాయకులు గుండె రమేష్ పరుశ రాములు చింత యాకన్న, శేఖర్ ఉపేందర్ రెడ్డిరాజుల లక్ష్మణ్ బోడపట్ల నవీన్ మహేష్ నరేందర్ ఉప్పుల మహేష్ ఉప్పుల సామ్రాట్ జోగు కిరణ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ సంఘ సంచాలకులు సిందూర్ యుద్ధ సైనికులకు సన్మానం.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 16.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోనీ శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానం గంధంపల్లి గ్రామంలోని రామాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సంఘ జెండా ఆవిష్కరించి సదా వత్సలే గీతాలాపన చేసి గురుపూజోత్సవం మంగళవారం ఘణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా బౌతిక్ జంపాల సోమయ్య, ఆర్ఎస్ఎస్ మానుకోట పూర్తి కాలం కార్యకర్త సందీప్, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు రమేష్, మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం 1925 సం,,లో నాగపూర్ లో హెగ్డే స్థాపించారు.స్వాతంత్ర్యం రాక ముందే దేశంలో సంఘం ఆవిష్యకతను , భారత దేశం లో హిందూ ఐక్యతా,వ్యక్తి స్వాభిమానం తదితర అంశాలపై విపులంగా సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల ఇన్చార్జి బాణోత్ రాందాస్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తుమ్మల శ్రీనివాసరావు, ఊకె రామూర్తి,కోశాధికారి దాసరి క్రాంతి,మండల కమిటీ సభ్యులు కూరియాల చంద్రయ్య,దేరంగుల రాంబాబు ,వన్నల రుద్రయ్య, వాన్నం రామారావు,అడపు జై,బిజ్జ కనకయ్య,చాట్ల లక్ష్మీ పత్తి,మహేష్ , పృద్వి కుమార్,మేడే ఉప్పేంద్ర,దికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాను తుపాకుల సతీష్ ఆర్మీ జవాన్ గా పనిచేస్తున్న తుపాకుల రాజులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# నేటి బాలలే రేపటి భావిభారత రథ సారధులు



## విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

**నాయకత్వ లక్షణం వ్యక్తి ఎదుగుదలకు దోహదపడుతుంది.**

**విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**

ఆత్మకూరు జూలై 16, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ తెరిసా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి నాయకుల నియామక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో వ్యక్తిగత , వృత్తిపరమైన, జీవితంలో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అని అన్నారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమాలు విలువలు పాటిస్తూ తమ బాధ్యతలు నిర్వహించాలన్నారు.నాయకత్వం కేవలం రాజకీయ రంగానికే పరిమితం కాదని,అన్ని రంగాల్లో నాయకత్వ లక్షణం వ్యక్తి ఎదుగుదలకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, తల్లిదండ్రుల యొక్క కలలను సహకారం చేయాలన్నారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే వారు భవిష్యత్తులో అన్ని ఒడిదొడుకులను ఎదుర్కొని ధైర్యంగా నిలబడగలరన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భాస్కర మూర్తి, ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మండల సమన్వయ కమిటీ ముద్దం సాంబయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, డైరెక్టర్ బూర రాజేందర్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కిసాన్ సెల్ రేవూరి జయపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ ఉపసర్పంచ్ మిరియాల కుమార్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కర్స్ కుమారస్వామి, ఆత్మకూరు గ్రామ ప్రధాన కార్యదర్శి అల్వాల రవీందర్, నాయకులు ఎలగొండ లింగమూర్తి, గోల్కొండ రమేష్, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి





**డి ఎస్ ఎఫ్.ఐ. నేత సాయికుమార్**

**వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ.**

**అడిషనల్ కలెక్టర్ లెనిన్ కు వినతి.**

**మహబూబాబాద్ టౌన్ జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య**

మహబూబాబాద్ జిల్లాలో భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం( డిఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్హవిడుదల చేయాలని గుగులోతు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం వందలాదిమంది విద్యార్థులతోటిహకురవి గెట్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.... ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులుహకోలోత్ సాయికుమార్, బుర్ర వీరభద్ర మాట్లాడుతూ... గత ప్రభుత్వం కూడా చెప్పిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ విద్యా వ్యవస్థను గాలికి వదిలేస్తేహబిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారని గుర్తు చేశారు. ప్రజా పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులు గోడు పట్టించుకోకపోతే మీ గతి కూడా గద్దె దిగాక తప్పదు అని హెచ్చరించారు. విద్యారంగానికి విద్య శాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఉన్న టీచర్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్, జిల్లా నాయకులు బానోత్ దేవేందర్. గుగులోత్ శివ వర్మ,హజవహర్లాల్ , రమేష్,ప్రవీణ్, లక్ష్మణ్, దిలీప్, పావని, మౌనిక, స్వప్న, తరుణ్ విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడూరు జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య ): బుధవారం రోజున మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెక్కొండ వ్యవసాయమార్కెట్ కమిటీ గూడూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో నెకొండ మార్కెట్ వైస్ ఛైర్మెన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ నాయక్,గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, మార్కెట్ డైరెక్టర్ సమ్మెట శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్,మంగీలాల్, బాలు, శ్రీను,జగన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్,మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గూడూరు జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం రోజున మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ కిషన్,మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్,మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి నోట్ బుక్స్ దుస్తులు పంపిణీ




ఆత్మకూరు జూలై 16, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల కేంద్రంలో సెయింట్ థెరిస్సా హైస్కూల్లో పేద విద్యార్థులకు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి చదువుతున్న తొగరు మణికంఠకు నోట్ బుక్స్, దుస్తువులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అందరి సహాయ సహకారాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాయిస్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల జనగామ కవులు కళాకారుల సంతాపం



జనగామ జిల్లా ప్రతినిధి జూలై 16. (సూర్య):- తెలంగాణ ఉద్యమకారులు, బీసీ పోరాట యోధులు, కవి రచయిత ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు సంయుక్తంగా బుధవారం సంతాపం ప్రకటించారు. బుధవారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాదులో మరణించారు. వీరు జనగామ జిల్లా పాలకుర్తి ,గూడూర్ గ్రామానికి చెందినవారు. ఆధిపత్య పెట్టందారీ విధానంపై అలుపెరుగని పోరాటం చేస్తూ వచ్చిన ప్రభంజన్ యాదవ్ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ,బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుల సిద్ధాంతం కోసం పోరాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమానమైన వాటా కోసం చివరి శ్వాస వరకు ఒక సామాజిక కార్యకర్తగా ఉద్యమం చేసిన ధైర్య దీశాలి. బహుజన మేధావి, తత్వవేత, అంతకుమించి గొప్ప మానవతవాది. ఈనాడు పేపర్ లో ఎడిటర్ గా ప్రారంభమైన తన జీవిత ప్రస్థానం, అనేక పత్రికల్లో ఎడిటర్ గా, చీఫ్ ఎడిటర్ గా పని చేస్తూనే ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఆఫీసర్ గా,ప్రొఫెసర్ గా సేవలందించారు. ఎక్కడ రాజీ పడకుండా బహుజన హక్కుల సాధన కోసం బీసీల రాజ్యాధికారం కోసం సామాజిక తెలంగాణ సాధన సమితి, మండల్ మహోద్యమం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మండల్ టి.వి, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ అనివార్యం, ఈ మధ్యకాలంలో మహానీయుల జాతర ఇలా అనేక వేదికల ద్వారా బహుజన సమాజ మార్పు కోసం, బీసీల రాజ్యాధికారం కోసం అనునిత్యం తన ఉపన్యాసాల ద్వారా,జానపద బాణీలో పాటల ద్వారా, కథలు,కవిత్వ రచనలు,కరపత్రాల, పుస్తకాల, సామాజిక వేదికల ద్వారా, టీవీ ఇంటర్వ్యూల ద్వారా సమాజాన్ని అనునిత్యము చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి. అమోఘమైన మేధస్సు,ఆంగ్లం,తెలుగు భాష పై వీరికి ఉన్న పట్టుతో వీరు రాసిన వ్యాసాల,రచనల ద్వారా అనేక మందికి అనేక రంగాల్లో ఉన్నతమైన స్థాయిలో అవకాశాలు రావడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల రాజ్యాధికార ఆకాంక్ష ఉద్యమం బలపడడానికి వీరు చేసిన కృషి అనిర్వచనీయం. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం రాజ్యాధికార సాధన కోసం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఈ తరుణంలో ఇలాంటి బీసీ రాజకీయ ఉద్యమ మేధావిని కోల్పోవడం తెలంగాణ, బీసీ సమాజానికి తీరని లోటు అని జనగామ కవులు కళాకారుల అభిప్రాయపడ్డారు. తన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రాసిచ్చిన గొప్ప త్యాగశీలి, బహుజన సేవారత్న ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఆశయాలను కొనసాగిస్తాం అని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంతాపాన్ని ప్రకటించిన వారిలో పెట్లోజు సోమేశ్వరాచారి, జి. కృష్ణ, అయిలా సోమనరసింహచారి, పానుగంటి రామమూర్తి, కోడం కుమారస్వామి, నక్క సురేష్, గడ్డం మనోజ్ కుమార్,లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, నిమ్మ జైపాల్ రెడ్డి డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్,కె. జగదీశ్వరి, కొట్టె శ్రీలత, బుదారపు లావణ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుంది







**గత పదేళ్లలో బీఆర్ఎస్ పేదలకు చేసిందేమీ లేదు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నాం**

**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు అందజేత**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలను మండలానికి చెందిన 95 మంది లబ్ధిదారులకు బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, ఇందిరమ్మ అంటేనే మహిళలకు అభిమానమని, ఇంకా రెండు విడతల్లో ఇండ్లు మంజూరవుతాయని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను, ఎంపిటిసిలను, జెడ్పీటీసీని గెలిపించుకోవాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్తుంది మరి ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని, గతంలో రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడూ రేషన్ కార్డులు ఇస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమనని, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాటి సురేష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి, ఎస్సీ,ఎస్టీ, బీసి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్ నాయక్, కాడబోయిన గణేష్, మహ్మద్ గులాం రసూల్, యూత్ మండల అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి,తోటకూరి పాండు కృష్ణ,రామచందర్ నాయక్,రెడ్డి రాజుల రమేశ్, దావెర అనిల్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య ఓడపల్లి పుల్లయ్య వంగ దశరథ జక్కుల గంగరాజు వరికెల రతన్ జీ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ పులిపంపుల భాస్కర్ పోతిరెడ్డి లీనారెడ్డి నీలారపు వెంకన్న దౌపాటి రవి తోటకూరి వెంకన్న మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార తోటకూరి సందీప్ గుగులోతు రాజేందర్ నరేందర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మాసంపల్లి సాత్విక్ పటేల్ గనుపాక ప్రదీప్ లొడంగి అశోక్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

## బచ్చన్నపేట మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



జనగామ జిల్లా ప్రతినిధి జులై 16.(సూర్య):-జనగామ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండలం తమ్మడ పల్లి. గోపాల్ నగర్. చిన్న రాంచెర్ల. గ్రామలలో క్లస్టర్ ఇన్చార్జిలు మేకల రాంప్రసాద్ మహమ్మద్ గులాం బాయ్ మహమ్మద్ యాకుబ్ పాషా మండల నాయకులు ఇర్రి రమణారెడ్డి కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలు అభిప్రాయాలు తెలియజేశారు అనంతరం క్లస్టర్ ఇన్చార్జిలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్యకర్తలు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో బిర్ఏస్ మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు,

## అప్పు తీసుకొని ఎంతకీ ఇవ్వడం లేదు..! మనస్థాపంతో మహిళ ఆత్మహత్యాయత్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు



భీమదేవరపల్లి, జూలై 16(మేజర్ న్యూస్ సూర్య):అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని మనస్థాపంతో ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు.. సుమారు 10 సంవత్సరాల క్రితం ముల్కనూర్ కు చెందిన గుడికందుల రమేష్ కు హసన్పర్తి మండలం దేవన్నపేటకు చెందిన పోలేపల్లి చంద్రశేఖర్ అప్పు ఇచ్చాడు. తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకుండా రమేష్ పలుమార్లు వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో సైతం పంచాయతీలు పెట్టినప్పటికీ తీరు మారలేదు. దీంతో బాధిత కుటుంబం ముల్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఈనెల 5న డబ్బులు చెల్లించేందుకు రమేష్ ఒప్పుకున్నాడు. కానీ ఒప్పందం ప్రకారం రమేష్ డబ్బులు చెల్లించలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన చంద్రశేఖర్ తల్లి యాదమ్మ బుధవారం రమేష్ ఇంటికి వచ్చి గడ్డి మందు తాగింది. వెంటనే ఆమెను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాధితురాలు చికిత్స పొందుతుంది.

# వ్యక్తి మృతికి కారకులైన ఆరుగురు నిందితుల అరెస్టు




## వివరాలు వెల్లడించిన ఏసీపి పింగిళి ప్రశాంత్ రెడ్డి

భీమదేవరపల్లి (ఎల్కతుర్తి), జూలై 16(మేజర్ న్యూస్ సూర్య):ఇటీవలే ఓ వ్యక్తి మృతికి కారణమైన ఆరుగురు నిందితులను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుల వివరాలను వెల్లడించారు. ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన గండికోట సాంబరాజు(32) తన స్నేహితులైన (గ్రామస్తులు) శీలం బాలరాజు, ఊదరి రాజు లతో కలిసి ఈనెల 12న గోపాల్పూర్ గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వైపు పావురాల షికారు కోసం పచ్చునూరి ప్రవీణ్ పొలం వైపు వెళుతుండగా, అప్పటికే అక్కడ అడవి పందుల కోసం గోపాల్పూర్ కు చెందిన తక్కళ్ళపల్లి చందర్ రావు అనే వ్యక్తి ప్రోద్భలం(సూచనలతో) అదే గ్రామానికి చెందిన పెండ్యాల తిరుపతి, ఎల్కతుర్తికి చెందిన బొజ్జ స్వామి, బొజ్జ సతీష్ అనే వ్యక్తులు అడవి పందులను సంహరించడానికి పచ్చునూరి ప్రవీణ్ రైతు పొలంలో ఉన్న విద్యుత్ పోల్ నుంచి తక్కళ్ళపల్లి నర్సింగారావు పొలం నారుమడి వరకు విద్యుత్ సరఫరాతో కూడిన వైరును అమర్చారు. వైరును గమనించక మృతుడు సాంబరాజు కాళ్ళకు విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో సాంబరాజు వెంట ఉన్న బాలరాజు, ఊదరి రాజు భయంతో అక్కడి నుంచి పారిపోయినట్లు వెల్లడించారు. తెల్లవారు జామున విద్యుత్ వైరు అమర్చిన పెండ్యాల తిరుపతి, బొజ్జ స్వామి, బొజ్జ సతీష్ వచ్చి చూడగా సాంబరాజు మృతదేహం కనిపించడంతో నేరం తమపైకి రాకుండా ఉండేందుకు సాంబరాజు మృతదేహాన్ని గోపాల్పూర్ గ్రామానికి చెందిన మాసిపెద్ది భాస్కర్ రావు అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో పడేసి, పావురాల షికారు కోసం వెళ్ళి బావిలో పడి మృతి చెందినట్లు చిత్రికరించి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మృతుని భార్య గండికోట మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా నమ్మదగిన సమాచారం మేరకు ఇందిరానగర్ గ్రామ సమీపంలోని గోపాల్పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆరుగురు నిందితులను పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్రవాహనాలు, అడవి జంతువులను చంపడానికి అమర్చిన కరెంట్ వైర్ ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సీఐ పులి రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన అరుణ్ కుమార్‌కు సిల్వర్ మెడల్ అందజేసి సత్కారం



## దాత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వనమాల రమేష్ కు ధన్యవాదాలు

## ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వ బడి పిల్లలను, వారిని చేర్పించిన తల్లిదండ్రులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో దేవరుప్పుల మండలంలోని ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లిలో బుధవారం ఐదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మొదటి స్థానంలో నిలిచిన వారాల అరుణ్ కుమార్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఉపాధ్యాయులందరూ కలిసి సిల్వర్ మెడల్ ప్రధానం చేసి వారి తల్లిదండ్రులు సోమరాజ్ జ్యోతి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందిన తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు పాఠశాలకు కావలసిన ఆఫీస్ టేబుల్ సిల్వర్ మెడల్ కొనుగోలుకు అయిన ఖర్చు రూ. 8 వేలు దేవరుప్పుల వాస్తవ్యులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వనమాల రమేష్ అందించినందుకు గాను పాఠశాల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత శ్రావణి లావణ్య భాస్కర్ నాయక్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తరిగొప్పుల, జులై 16 మేజర్ న్యూస్ సూర్యమండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ సుశీల అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న తన కూతురి 2009-10 వ సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు భాదిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి దశదిన కర్మ ఖర్చుల కోసం ఇరవై ఒక్క వేల నాలుగు వందల రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం రోజున వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎదునూరి కర్ణాకర్, బుర్ర గోని హేమలత, వాసవి, సురేష్,జంగ రవి, అనిల్, అంకం రాజు, కనకరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశల వారి పోరాటం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి ) నిర్ణయం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్



పాలకుర్తి జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య)జూలై 23,24 తేదీలలో మెమోరాండాలు,ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహా ధర్నా ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను సవరించాలని యు ఎస్ పి సి డిమాండ్ చేస్తుందని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుంది. మేనిఫెస్టోలో పొందుపరిచిన ఎన్నికల హామీలు అమలు పరచడం లేదు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈనెలాఖరులో పూర్తి చేయాలి. నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, కాళీ పోస్టులను భర్తీ చేయాలి. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ మంత్రుల, ఆఫీసర్ల కమిటీలు వేసిన సమస్యల పరిష్కారం కాకపోవడంతో ఉద్యమ కార్యచరణ చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూఎస్పిసి) నిర్ణయించింది. ఈనెల 23 24 తేదీలలో మండల తహసిల్దార్ ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమోరాండాలు అందజేయాలని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు,ఆగస్టు 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహించడం జరుగుతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## కన్నకూతురిని కాటేయబోయిన తండ్రిపై పోక్సో కేసు

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):అభం.. శుభం తెలియని మైనర్ బాలికపై తన తండ్రి అసభ్యకరంగా ప్రవర్తించడంతో అతనిపై పోక్సో కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. తండ్రి ప్రవర్తనను తల్లికి తెలిపిన ఎలాంటి స్పందన లేకపోవడంతో తన తండ్రి చేష్టలు ఎక్కువ కావడంతో చివరికి తన బాధను పెద్దమ్మకు తెలిపింది బాలిక పెద్దమ్మ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బాలిక తండ్రిపై ఫోక్సో కేసు నమోదు చేసి బాలికను బాలల సంరక్షణ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి







### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి తేజ

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ తెలిపారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారు. వైద్య శిబిరంలో మొత్తం 104 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎవరికైనా వ్యాధి నిర్ధారణ కాబడినట్లు గుర్తించబడితే వారికి ఉచితంగా మందులతో పాటు పౌష్టిక ఆహారం ప్రతినెల రూ. 1000 బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గతంలో వ్యాధి బారిన పడ్డ వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. టిబి వ్యాధిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. అనంతరం ప్రస్తుతం గ్రామానికి చెందిన టీబీ వ్యాధిగ్రస్తులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు గుడ్లు న్యూట్రిషన్ ఫుడ్ అందజేసిన దేవరుప్పుల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి ఉప్పల్ రెడ్డి కోశాధికారి ఈదునూరి రామచంద్రారెడ్డి మాజీ అధ్యక్షులు ఈదునూరి నరసింహారెడ్డి సభ్యులు పట్టాభి రాంరెడ్డి వీరారెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ సుమన్ డాక్టర్ మనోజ్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ సూపర్వైజర్ సంపూర్ణ ఏఎన్ఎం వసంత ఆశ వర్కర్లు లక్ష్మి అనిత పుష్ప జ్యోతి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి..



కేసముద్రం, జూలై 16: మండలంలోని గాంధీ నగర్ తండ నివాసి భూక్య దేవాకు చెందిన గేదె బుధవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. గ్రామ శివారులో మేత మేస్తున్న గేదె ప్రమాదవశాత్తు బుధవారం సాయంత్రం తెగిపడి ఉన్న ఎల్ టీ విద్యుత్ తీగకు తాకడంతో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

సూర్య



## నానో యూరియాతో రైతులకు మేలు .

### -మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు.



కురవి,జులై 16మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు నానో యూరియా తో ఎంతో మేలు అని మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు అన్నారు. బుధవారం మండలంలోని సూదనపల్లి గ్రామంలోని రైతు వేదికలో గ్రామ ప్రజలకు నానో యూరియా మరియు నానో డీఏపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ సిఫార్సు మేరకు యూరియాను వరి పంటలో అయితే మొదట ఐదు రోజుల్లోపు 15 కేజీలు ఒక నెల తర్వాత 35 కేజీలు ఆ తర్వాత చిరు పొట్ట దశలో 30 కేజీలు చల్లవలసి ఉండగా రైతులంతా 45 కేజీల యూరియాను తగ్గించి వాటి స్థానంలో నానో ప్లస్ యూరియాను రెండవ దఫా మరియు మూడవ దఫాలో వాడుకోవాలని సూచించారు.అలాగే పత్తిలో 135 కేజీల యూరియాను నాటు వేసిన మొదటి ఐదు రోజుల్లో 25% యూరియాను తర్వాత 75% యూరియాను 20 నుంచి 25 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా వాడుకోవాలని అన్నారు. మొదటి దశలో గుళికలు యూరియాని వాడుకొని తర్వాత దశలో నానో ప్లస్ యూరియాతో ప్రత్యామ్నాయంగా వాడుకున్నట్లయితే నేల సారావతం దెబ్బతినకుండా రైతులకి తక్కువ ఖర్చుతో దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దేవ మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజర్ వెంకన్న మా లోతు ధన్సింగ్ గాండ్ల సతీష్, గాండ్ల వెంకన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఢిల్లీ నేషనల్ ఛాంపియన్ షిప్ లో 2 బంగారు పతకాలు సాధించిన అభినయశ్రీ



భీమదేవరపల్లి, జూలై 16(మేజర్ న్యూస్ సూర్య):ఢిల్లీలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రెండు బంగారు పతకాలను సాధించింది.100 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో పోటీపడిన అభినయశ్రీ, రెండు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం లో నిలిచి బంగారు పతకాలు సాధించింది. అభినయశ్రీ ప్రస్తుతం కీసర గుట్ట వద్ద వర్తని పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. అభినయశ్రీ విజయం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్య



### -కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
### -ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

కురవి,జులై 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజల సంక్షేమ మే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై మాట్లాడారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోంది. కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడం జరుగుతోంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీమతి విజయ, ఎంపీడీవో వీరబాబు,కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వీరభద్రం,ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, పిఏసీఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి అవీరే మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్,టౌన్ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రం, యూత్ అధ్యక్షుడు దడిగల శరత్, ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,దయ్యాల శ్రీధర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొర్ని సురేష్, మాజి ఓడిఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి,మాజి ఆలయ చైర్మన్లు రామ్ నాయక్,బండి లక్ష్మారెడ్డి,ఆలయ ధర్మకర్తలు దొంగల జనార్దన్ రెడ్డి,చిన్నం గణేష్,మాజి సర్పంచులు,ఎంపిటిసిలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అధికారం ఇచ్చారు ప్రజలకు సేవ చేయండి




### మీ పార్టీని చక్కదిద్దుకొని అప్పుడు మమ్మల్ని అనండి
### మీ సొంత గ్రామం చర్లపాలెంలో
### నియంత పాలన వల్ల రాజీనామాల పర్వం
### అందరికీ ఆదర్శంగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్

దేవరుప్పుల జూలై 16 మేజర్ న్యూస్ (సూర్య):బీఆర్ఎస్ దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నారై ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీరు మీ పార్టీని చక్కదిద్దుకోండి మీకు ప్రజలు అధికారం ఇచ్చారు ప్రజలకి సేవ చేయండి కానీ మా పార్టీలో విషయాలు మీకు అవసరం లేదు, ఇక నైనా మీకు మంచి బుద్ధి రావాలని అ దేవుణ్ణి వేడుకుంటున్నానని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మాట్లాడుతూ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఎన్నారై ఝాన్సీ రెడ్డి మీరు మీ స్వంత గ్రామం చర్లపాలెం మీ గ్రామ పార్టీ అధ్యక్షులు గత 10 సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేసాడు మీ నియంత పోకడల వల్ల రాజీనామా చేసారు అది చూసుకోండి అని అన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడుతూ మా పార్టీలో ఏ నిర్ణయం అయినా అందరం కలసి సమిష్టి నిర్ణయం తీసుకోని ముందుకువెళు న్నామని ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే దేవరుప్పుల మండలం నాయకత్వం చేసే ప్రతి కార్యక్రమం అందరికి ఆదర్శంగా ఉంటాయని, అది జీర్ణించుకోలేని మీరు మా పార్టీలో ఏదో జరుగుతుంది అని నీ మోచేతి నీళ్లు తాగే పత్రికల్లో నిజాలు ప్రజలకి తెలియజేసేలా చెప్పు కానీ తప్పుడు వార్తలు ప్రచురిస్తే తగిన బుద్ది చెప్పాల్సి వొస్తుంది అన్నారు. జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ మాట్లాడుతూ మీరు ఒక ఫేక్ పత్రిక ద్వారా మా పార్టీ మీద విష ప్రచారం చేస్తున్నారు ప్రజలు మీరు ఎన్ని ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మండల నాయకులు గొడుగు మల్లికార్జున్ మాట్లాడుతూ వార్త పత్రికల్లో వొచ్చే వార్తలు ప్రజలను చైతన్య వంతం చేసే విధంగా ఉండాలి కానీ ప్రజల్లో అయోమయానికి గురి చేసే విధంగా ఉండకూడదు ఇలాంటి కథనాలు పునరావృతం అయితే ఆ పత్రికకి తగిన బుద్ధి చెప్పాల్సి వొస్తుంది అన్నారు. ఈ పత్రిక సమావేశంలో మండల ముఖ్య నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.